

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టి రామారావు 101 జయంతిని తిరుపతి జిల్లాలో వేడుకగా నిర్వహించారు. బైరాగిపట్టెడలో టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, టిటిడి బోర్డు మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, కార్పొరేటర్ ఆర్. సి. మునికష్ణ పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. నారావారిపల్లిలో చంద్రబాబునాయుడు స్వగృహం ఆవరణలో నారా ప్రతాప్‌నాయుడు అధ్యక్షతన నివాళి అర్పించారు. కందులవారిపల్లి సర్పంచి లక్ష్మి, బిసి సెల్ కార్యదర్శి చెంగల్రాయల ఆచారి పాల్గొన్నారు. (వార్తలు 6లో..)

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో..

వేతన జీవుల వెతలు

మూడు నెలలుగా అందని జీతాలు

అద్దెలు కట్టలేక..ఫీజులు చెల్లించలేక..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఒకటో తారీఖు వచ్చిందంటే చాలు వేతనజీవుల వెన్నులో వణుకు పుడుతుంది..ఇంటి అద్దె మొదలు పాల బిల్లు, కరెంట్ బిల్లు, ఫోన్ బిల్లు, పేపర్ బిల్లు, ఈఎంఐలు వెంటాడుతుంటాయ్..ఈ క్రమంలో ప్రతి నెలా ఒకటో తారీఖు నాటికి జీతాలు ఖాతాల్లో పడకుంటే వేతన జీవుల వెతలు చెప్పనలివి కావు. ఇంటి ఓనర్ నుంచి పేపర్ బాయ్ వరకు వాళ్ళు పెట్టే ఛివాట్లు తినాల్సిందే. అదే పరిస్థితిని ఎదుర్కొనాల్సి వస్తోంది. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో పనిచేసే వేతన జీవులకు గత మూడు నెలలుగా ఖాతాల్లో జీతాలు పడకపోవడంతో బతుకుబండిని భారంగా లాక్కొస్తున్నారు. మార్చి నుంచి వారి విధానంలో మార్పు రావడంతో ఈ పరిస్థితి తలెత్తిందని అధికారులు అంటున్నా పాలనా సిబ్బంది లోపమే ఇందుకు కారణమని వేతనజీవులు మండిపడుతున్నారు.

రూ. 60 లక్షల బకాయి!

స్థానిక శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు, వైద్యేతర సిబ్బందిని కలుపుకుని మొత్తం 89 మంది పని చేస్తున్నారు. వీరికి 2024 ఫిబ్రవరి వరకు ఏపీ వైద్య విధాన పరిషత్ ద్వారా ఆయా జిల్లా కేంద్ర ట్రెజరీ కార్యాలయం నుంచి వేతనాల చెల్లింపులు జరిగేవి. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ విధానాన్ని మార్చి సిబ్బందిని వైద్య విధాన పరిషత్ నుంచి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కిందకు ఈ ఏడాది మార్చిన తీసుకొచ్చింది. జీరో వన్ జీరో కింద వీరిని తీసుకొచ్చి స్థానిక ట్రెజరీ ల గుండా వేతనాలు చెల్లించేలా సంస్కరణ తెచ్చింది. అయితే ఈ విధానంలో సిబ్బంది అన్ని వివరాలు జీరో వన్ జీరో వెబ్ సైట్ లో సకాలంలో అప్డేట్ కాకపోవడంతో సిబ్బంది వేతనాల చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం అమల్లోకి వచ్చినా పక్కనే ఉన్న నగరి, పుత్తూరు ఎహెచ్ ఆసుపత్రుల నందు సకాలంలో సిబ్బందికి వేతనాలు చెల్లించారు. అయితే శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో మాత్రం స్థానిక శ్రీకాళహస్తి ట్రెజరీ కార్యాలయ జీరో వన్ జీరో వెబ్ సైట్ కు ఎందుకు సిబ్బందికి సంబందించిన అప్డేషన్ జరగలేదని ప్రశ్నిస్తున్నారు. ఫలితంగా తమకు మార్చి, ఏప్రిల్ నెలలకు వేతనాలు అందలేదనీ, కుటుంబ పోషణ కష్టతరమైందాంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మే నెలకైనా జీతాలు పడుతాయా? లేదా..? అన్న అనుమానాన్ని సిబ్బంది వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. వేతన విధానంలో మార్పు కారణంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి మార్చి, ఏప్రిల్, మే నెలలకు గాను సుమారు రూ.60 లక్షల మేర బకాయి చెల్లించాల్సి ఉంది. ఇకనైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

సిబ్బంది వివరాల అప్డేషన్ వల్లే జాప్యం

డాక్టర్ విజయలక్ష్మి, సూపరింటెండెంట్

రాష్ట్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, వైద్యేతర సిబ్బందికి జిల్లా ట్రెజరీ లనుంచి కాకుండా జీరో వన్ జీరో ద్వారా స్థానిక ట్రెజరీ లకే వేతనాల చెల్లింపులు బదలాయించడం హర్షణీయం. అయితే వెబ్ సైట్ లో సిబ్బందికి సంబంధించిన వివరాల అప్డేషన్లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో జీతాలు చెల్లింపు ఆలస్యమైంది. అంతేకాకుండా శ్రీకాళహస్తి ఏహెచ్ లో సిబ్బంది సంఖ్య ఎక్కువగా ఉండటం, ట్రెజరీ కార్యాలయంలో రద్దీ ఉడడం కూడా ఆలస్యానికి ఓ కారణం కావచ్చు. జూన్ ఒకటో తారీఖు నాటికి అందరికీ వేతనాలు అందుతాయ్.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

రాష్ట్ర హక్కులపై మాట్లాడేవారేరి..?

జూన్‌లో పింఛన్ల పడిగాపులు లేకుండా చూడాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు రాష్ట్రాల హక్కుల కోసం లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకుని టిడిపిని స్థాపించారని, అయితే ప్రస్తుతం రాష్ట్రాల హక్కుల కోసం టిడిపిలోనూ, వైసిపిలోనూ మాట్లాడేవారే లేరన్నారు. ఎన్టీఆర్‌కు పూలమాలలు వేస్తున్న నాయకులు, ఆయన ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. దారితప్పిన టిడిపిని ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులే తిరిగి గాడిలో పెట్టాలన్నారు. ఎన్టీఆర్, నెహ్రూ, కందుకూరిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తిరుపతి సిపిఎం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా ప్రధాని మోడీ ఉపన్యాసాలు వింటే దేశభవిష్యత్ ఏమవుతుందోనని భయం వేస్తుందన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఎత్తేస్తామని చెబుతున్న మోడి, దేశంలో వెనుకబాటు, పేదరికాన్ని దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్లు ఏర్పాటు చేశారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముస్లింలకు సైతం వెనుకబాటుతనంతో రిజర్వేషన్లు ఇచ్చారని, మత రిజర్వేషన్లు రద్దు చేస్తే హిందువులకూ రిజర్వేషన్లు ఉండవన్నారు. ఈ విషయం బిజెపి కార్యకర్తలకూ తెలుసన్నారు. జూన్ నెలలో పింఛన్ల కోసం పడిగాపులు పడేలా చేస్తే క్షమించరాని తప్పిదం అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట హృదయ విదారక ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కూలీలు ఎండతీవ్రత తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నారని, చంటిపిల్లలను సైతం ఎండల్లోనే ఉంచి పనులు చేసుకోవడం బాధాకరమన్నారు. రోజంతా కష్టపడినా కూలీలకు రూ.200 కూలి దక్కడం లేదన్నారు. ఉపాధి కూలీలకు కనీస కూలి రూ.400, వైద్య సౌకర్యాలు, పనిచేసే చోట కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న హింసకు టిడిపి, వైసిపి రెండు పార్టీలు ప్రధాన కారణమన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలమయ్యిందన్నారు. మోడీ చెప్పినట్లు ఈసీ ఆడుతుందన్నారు. ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, ప్రజా మద్దతు కోరిన ఏకైక పార్టీ సిపిఎం అని స్పష్టం చేశారు. రాబోవు రోజుల్లో ఎవ్వరూ అధికారంలో ఉన్న బెయిల్‌పై ఉన్న ముఖ్యమంత్రులేనని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి, అంగేరి పుల్లయ్య పాల్గొన్నారు.

కౌంటింగ్ హాలు పరిశీలించిన ఎన్నికల అధికారి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సార్వత్రిక ఎన్నికలు- 2024 ఓట్ల లెక్కింపులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాలు ఏర్పాట్లును పగడ్భందీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాలు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాలు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం, ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఉండేలా చూడాలని తెలిపారు. అనంతరం సీసీటీవీ కెమెరాల ఈవిఎం లను పరిశీలించి భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 ఓట్ల లెక్కింపుకు విధులు కేటాయించబడిన సిబ్బంది శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కౌంటింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేసేలా కషి చేయాలన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మోడల్ కౌంటింగ్ కేంద్రం నందు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎఆర్‌ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్స్ అసిస్టెంట్ లకు పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ పేపర్స్, ఈ వీ ఎం ద్వారా ఓట్ల లెక్కింపు పై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్, సూళ్లూరుపేట రిటర్నింగ్ అధికారి చంద్రముని, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సుశీల దేవి పాల్గొన్నారు.

పీకే మాటలు నమ్మి బెట్టింగ్‌లా..?

ప్రజాశక్తి - తిరుమల

ప్రశాంత్ కిషోర్ టిడిపిలో చేరి అశాంతి కిషోర్‌గా మారాడని, అతని మాటలు నమ్మి బెట్టింగులు కాయడం తెలివితక్కువని మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ అన్నారు. తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రశాంత్ కిషోర్ మాటలకు చింతకాయలు రాలవని, శకునం పలికిన బల్లి కుడితిలో పడ్డ విధంగా పికె రాజకీయంగా సక్సెస్ కాలేదన్నారు. పీకే మాటలు నమ్మి టిడిపిలో చాలామంది బెట్టింగ్ కాస్తున్నారని, 2019 ఫలితాలే పునరావృతం అవుతాయన్నారు. దేశం నిర్ఘాంతపోయేలా ఎపిలో ఫలితాలు వస్తాయని, జగన్ జూన్ 9న రిషికొండలో ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వారిలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, లవ్‌మీ సినిమా టీమ్ హర్షిత్‌రెడ్డి, ఆశిష్‌రెడ్డి ఉన్నారు.

అగ్నిబాన్ రాకెట్ ప్రయోగం వాయిదా

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

శ్రీహరికోట రాకెట్ ప్రయోగకేంద్రంలో ప్రేవేటు ప్రయోగ వేదికపై నుండి మంగళవారం ఉదయం 5 గంటల 45 నిమిషాలకు జరగాల్సిన అగ్నిబాన్ రాకెట్ ప్రయోగాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. 700 కిలోమీటర్ల ఎత్తులో ఉండే కక్ష్యలోకి 300 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను తీసుకు వెళ్ళడానికి అగ్నికుల్ కాస్మోస్ సంస్థ వారు ఈ రాకెట్ ను రూపొందించారు. ఈ ప్రయోగాన్ని ఏప్రిల్ 7 న జరపాల్సి ఉంది కానీ ప్రయోగానికి 129 సెకండ్ల ముందు సాంకేతిక లోపాన్ని గుర్తించి వాయిదా వేశారు. తిరిగి మంగళవారం జరపాలని నిర్ణయించారు. కానీ మంగళవారం కూడా ప్రయోగాన్ని తాత్కాలికంగా హెూల్డ్ చేశారు. ఇస్రో చైర్మన్ సోమనాద్ ప్రయోగాన్ని పర్యవేక్షించడానికి షార్ కు విచ్చేశారు.

వచ్చేది మోడీ , జగన్‌ల వ్యతిరేక ప్రభుత్వమే : చింతామోహన్

ప్రజాశక్తి - తిరుపతి సిటి

వైయస్సార్ వారసుడని , ఒక్క ఛాన్స్ ఇద్దామని ఓటర్లు అభిప్రాయపడటం వల్లనే వైయస్ జగన్ సీఎం అవగలిగాడని కాంగ్రెస్ తిరుపతి ఎంపీ అభ్యర్థి చింతా మోహన్ వెల్లడించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా ముందు యార్లపల్లి గోపి తదితరులతో కలసి ఆయన మాట్లాడుతూ.. ఏపీకి రాజధానిగా తిరుపతిని చేయాలని తాను డిమాండ్ చేయడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. దీంతో తనకు కాంగ్రెస్ తిరుపతి ఎంపీ సీట్ రానీకుండా కొంతమంది అడ్డుపడ్డారన్నారు. దేశం మొత్తం మీద కాంగ్రెస్ పార్టీకి కన్యాకుమారి నుండి రామేశ్వరం వరకు ఎస్సీలు , ముస్లిమ్స్ అధిక సంఖ్యలో ఓట్లు వేశారని కొనియాడారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులకు అవకాశం ఇవ్వడంతో తిరుపతిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే స్థానాన్ని కోల్పోయిందని, లోపాయకారి ఒప్పందంతో (సిపిఐ) కంకి కొడవలికి కట్టబెట్టడం పట్ల అయిష్టతను వ్యక్తం చేశారు. శ్రీవారి నిధులను తిరుపతి అభివద్ధికి కేటాయించడం సమంజసమన్నారు. టీటీడీ అనుబంధ సంస్థ శ్రీ వెంకటేశ్వర స్విమ్స్ హాస్పిటల్ లో డబ్బు కట్టందే వైద్యం చేయకపోవడం బాధాకరమన్నారు. గతంలో ఇతర దేశాల నుంచి వచ్చే ఫండ్స్ తో వేలూరు సిఎంసి లో ఉచిత వైద్యం ఉండేదన్నారు. నేడు విరాళాలు రాకపోవడం వలన పేమెంటు లేనిదే వైద్యం లేకుండా పోయిందని పేదవాడి వైద్యంపై ఆయన స్పందించారు. టీటీడీ ద్వారా ఉచిత వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రూయా ఆసుపత్రి నందు పైతాలజీ ట్రీట్మెంట్ డిపార్ట్మెంట్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ చిక్కుల్లో ఉందని కోలుకోవడానికి వందేళ్లు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ తిరిగి అభివద్ధి పథంలో ముందుకెళ్లాలంటే.. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రావాలని .. అప్పుడే అది సాధ్యమన్నారు.

పంచాయితీ అధికారులకు రెవెన్యూ నోటీసులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మంగళం ప్రాంత పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీ మంగళం గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబర్ 31లో నిషేధిత జాబితాలో గల భూమిలో పంచాయతీ అనుమతులు లేనిదే ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని తిరుపతి అర్బన్ మండలం రెవెన్యూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానీ బాషా, విఆర్‌ఓలు భూపతి ఆచారి, సుమన్‌లు పంచాయతీ కార్యదర్శి, మండల అభివద్ధి అధికారి, ఎలక్ట్రికల్ విభాగం ఏఈకి నోటీసులు జారీ చేశారు. మంగళం వీఆర్వో భూపతి ఆచారి వివరాల మేరకు.. సర్వేనెంబర్ 31లో గల భూమి గతంలో భూ రిజిస్ట్రేషన్లు జరిగేవని, అయితే ప్రభుత్వం సదర్ సర్వే నెంబర్ను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిందన్నారు. సదరు సర్వే నెంబర్లో మంగళవారం నిర్మాణాలు చేస్తుండడంతో అడ్డుకున్నామన్నారు. దీంతోపాటుగా నిర్మాణాలు చేస్తున్న వారి భూ రికార్డులను ఏడు రోజులలోపు తమ వద్దకు తెచ్చి చూపాలని ఆదేశించామన్నారు.

అక్రమలకు అం(పం)దగ...

లంచాల మత్తులో అధికారులు / యథేచ్ఛగా తవ్వకాలు

ప్రజాశక్తి - నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేటలో అనుమతులు లేని అక్రమ తవ్వకాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. అక్రమ వ్యాపారులు రోజురోజుకి మరింత విచ్చలవిడిగా చెలరేగిపోతూ 'ఎవరికి ఇవ్వాల్సింది వాళ్లకు ఇస్తున్నాం, ఏ అధికారి మమ్మల్ని అడ్డుకుంటాడు చూస్తాం' అంటూ మీడియా ముందే అధికారులకు బహిరంగంగా సవాల్ విసురుతున్నారు. అక్రమ తవ్వకాల వెనుక బడాబడా నాయకులు ఉండడంతో ఏ అధికారీ సాహసించి అడ్డుకునే పరిస్థితి లేకుండా పోయింది. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలా లేదు. మీడియాలో వచ్చినా అది షరా'మామూలే' అన్న చందంగా అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి.

నాయుడుపేటలోనే కాదు, చుట్టుపక్కల మండలాల్లోనూ అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతోంది. నాయుడుపేటలోని ఓ ప్రముఖ వ్యక్తికి టిప్పర్లు, ట్రాక్టర్లు ఉన్నాయి. ప్రైవేట్ వెంచర్లను కాంట్రాక్టు తీసుకుని ఈయన వాహనాల్లోనే కాకుండా, వేరొకరి వాహనాలనూ తెప్పించుకుని మట్టి, గ్రావెల్ రవాణా చేస్తుంటాడు. తవ్వడానికి, రవాణాకు ఎటువంటి అనుమతి తీసుకోకపోవడం జగమెరిగిన సత్యం. ప్రభుత్వానికి పన్ను సైతం చెల్లించడు. రేయింబవళ్లు ఇష్టానుసారంగా రవాణా కొనసాగిస్తుంటాడు. ప్రభుత్వాధికారులతోనే కాదు, పెద్దపెద్ద నాయకులతోనూ ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. చుట్టుపక్కల మండలాల్లో ఎలాంటి ప్రైవేట్ వెంచర్ వేస్తున్నా, వారినుంచి ఆయనకు పిలుపు రావాల్సిందే. ఆయన చేస్తున్న అక్రమ వ్యాపారానికి పన్ను కట్టాల్సి వస్తే ఏడాదికి కోట్లల్లోనే ఉంటుంది.

అప్పగిస్తే చర్యలు తీసుకుంటాం : మైనింగ్

మైనింగ్ అధికారిని ఫోన్‌లో వివరణ కోరగా 'మాకు సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఒకవేళ మేం స్పందించి వచ్చినా దొరకడం లేదు. స్థానిక అధికారులకూ వారిని అడ్డుకునే అధికారం ఉంది. వారు అదుపులోకి తీసుకుని మాకు అప్పగిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. స్థానిక అధికారులను సంప్రదించగా మైనింగ్ అధికారులదే మెయిన్ బాధ్యతని, వారే పట్టించుకోకపోతే మాకెందుకు అని వీరు దాటవేస్తుండటం గమనార్హం.

మళ్లీ భానుడి భగభగలు

42 డిగ్రీలకు పెరిగిన ఉష్ణోగ్రతలు / నిర్మానుష్యంగా పధాన కూడళ్లు / ఎండలతో బోసిపోతున్న చిరు వ్యాపారాలు

ప్రజాశక్తి - డక్కిలి

రోహిణి కార్తెలో రోళ్ళు పగిలే ఎండలు ఇవే అన్నట్లుగా వెంకటగిరి నియోజకవర్గంలో వారంరోజులుగా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఎండలు భగ భగ మండిపోతుండడంతో వెంకటగిరి, డక్కిలి ప్రాంతాల్లో ప్రధాన కూడళ్ల నిర్మానుష్యంగా మారుతున్నాయి. మంగళవారం వెంకటగిరిలో 42 డిగ్రీల ఉష్ణోగత నమోదు కాగా.. మిగతా మండలాల్లో 40 నుంచి 42 డిగ్రీలకు చేరింది. ఈ నెల ఆరంభంలో వెంకటగిరి ప్రాంతంలో ఎండల తీవ్రత 47 డిగ్రీల వరకు కొనసాగగా.. ఈనెల 10 తేదీ నుంచి 23 తేదీ వరకు అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడి ఎండకాలం తగ్గినట్లేనని ప్రజలు సంతోషించారు. కానీ మళ్లీ ఎండలు పెరగడంతో ఉక్కపోత, వేడితో నియోజకవర్గ వాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

మంగళవారం గరిష్ట ఉష్ణోగ్రత 42 డిగ్రీలుగా నమోదు కావడం, జూన్ 3 వ తేదీ వరకు ఎండలు మరింత పెరిగి , ఉక్క పోత వాతావరణం ఉండే అవకాశం ఉందని, జూన్ నెల మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉందని , అప్పటివరకు వేడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. ఉదయం 9 గంటలు దాటిందంటే చాలు ఇంటి నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఉదయం 7 గంటల నుంచే సూర్య ప్రాతాపం మొదలై సాయంత్రం 5 గం టల వరకూ వడగాలుల తీవ్రత తగ్గడం లేదు. అత్యవసరమైతేనే బయటకు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. జనసంచారం లేక పండ్లు, కూరగాయలు విక్రయాలు పడిపోయాయి. వెంకటగిరి లోని బజారువీధి, కాసిపేట సెంటర్, త్రిభువని సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జన సంచారం లేక రోడ్లు వెలవెలబోతున్నాయి. దీంతో ఖాళీగా పండ్లబండ్లు వంటి చిరు వ్యాపారులు వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఎండకు కూరగాయలు, పండ్లు వాడి పోయి వారు నష్టపోతున్నారు. ప్రయాణికుల రాకపోకలు లేక మధ్యాహ్న సమ యంలో ఆర్టీసీ బస్సుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బస్టాండ్, రైల్వేస్టేషన్, ఇతర ప్రాంతాలకు ప్రయాణికుల రాకపోకలు లేక ఆటోల గిరాకీ లు తగ్గాయని ఆటోవాలాలు వాపోతున్నారు.

వెలవెలబోయిన వెంకటగిరి త్రిభుని సెంటర్

ఖరీఫ్ సాగుకు కష్ట కాలమే...

ధాన్యం ధరలు ఆశాజనకంగా ఉండడంతో వెంకటగిరి ప్రాంతరైతులు కోటి ఆశలతో ఖరీఫ్ సాగును చేపట్టారు. అయితే వరుణుడు ముఖం చాటేయడం, చెరువుల్లో సాగునీటి లభ్యత లేకపోవడం, వెంకటగిరి నియోజకవర్గానికి ప్రధాన సాగునీటి వనరైన తెలుగుగంగ కాలువలో నీటి విడుదల లేకపోవడం వంటి కారణాలతో ఈ ప్రాంత రైతులకు సాగునీటి బెంగ పట్టుకుంది. మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న ఎండల ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి బోరు బావుల్లో వస్తున్న అరకొర నీరు తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. జూన్ మొదటి వారంలో రాష్ట్రాన్ని తాకనున్న నైరుతి రుతుపవనాల వల్ల వర్షాలు కురిస్తే తప్ప ఖరీఫ్ సాగు కష్టమేనని రైతులు తెలియజేస్తున్నారు. ఇక వెంకటగిరి ప్రాంతంలో ఉద్యాన పంటలైన నిమ్మ మామిడి అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఆ తోటలకు సైతం ప్రస్తుతం నీటి తడులు అందక దిగుబడులపై ప్రభావం చూపుతోందని రైతులు వాపోతున్నారు.

ఎంఎల్‌సిపి పనులు పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని అన్నారావు కూడలి, యశోదనగర్, భవాని నగర్, తిలక్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, సుబ్బలక్ష్మి కూడలి, డి.ఆర్. మహల్, ఎయిర్ బైపాస్ రోడ్డు, రైతు బజార్, ఆర్.సి.రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అక్కడక్కడ రోడ్లపైన, దుకాణాల వద్ద చెత్త ఉండడంతో అపరాధ రుసుము వసూలు చేయాలని హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ ను ఆదేశించారు. మురుగు కాలువల్లో చెత్త తొలగించే వారు బూట్లు, చేతులకు గ్లౌజ్ లు వేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రోడ్లపైనే, కాలువల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు. ప్రజల్లో కూడా అవగాహన పెంచాలని అన్నారు. తమ ఇండ్ల వద్దకు వస్తున్న వాహనాల వారికి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ అదితి సింగ్ ప్రజలను కోరారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణ పనులను కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. ఏడు అంతస్తు ల్లో నిర్మిస్తున్న ఈ భవనంలో రెండు సినిమా హల్లు, రెండు షాపింగ్ కాంప్లెక్స్ లు, ఫుడ్ కోర్టు తో పాటు 296 కార్లు పార్కింగ్ చేసేలా ఈ భవనం నిర్మిస్తున్నామని అధికారులు వివరించారు. పనులు ఆలస్యంగా జరుగుతోందని, ఇచ్చిన గడువు లోపు నిర్మాణపనులు పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి. ఈ. రాజు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ ఉన్నారు.

ఘనంగా విరుపాక్షమ్మ జాతర వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: గాంధీ నగర్‌లో వెలసిన విరుపాక్షమ్మ జాతరను గాంధీనగర్ ప్రజలు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి ఘనంగా నిర్వహించారు. పాకాల పంచాయతీ గాంధీనగర్ వెలసిన విరుపాక్షమ్మ అమ్మవారి జాతరను ఆలయ కమిటీ పెద్దల ఆధ్వర్యంలో గాంధీ నగర్ ప్రజలు మంగళవారం అమ్మవారికి పొంగళ్ళు పెట్టి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు మురళి, చలపతి, రంజిత్, మధుబాబు, సుబ్బు, రాజా, ధనంజయ పాల్గొన్నారు.

మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని విద్యాశాఖ కార్యాలయానికి మంగళవారం పాఠ్యపుస్తకాలు చేరాయి. ఈ పుస్తకాలను ఎమ్మార్సీ సిబ్బంది మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్ మునిసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ కార్యాలయంలో భద్రపరిచారు. పుస్తకాలను పాఠశాల ప్రారంభం రోజున ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు అన్ని పుస్తకాలు అందగా మిగిలిన 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకములు రావలసి ఉందని అధికారులు తెలిపారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

- ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విధి నిర్వహణలో అలసత్వం ఉండకూడదని తొట్టంబేడు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ అన్నారు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. ప్రతి సచివాలయంలోనూ సిబ్బంది నూరు శాతం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా సాధారణ సెలవు పెట్టినట్లయితే సంబంధిత అధికారి వద్ద తప్పనిసరిగా లీవ్ అప్రూవల్ చేయించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది వారి శాఖలకు సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సర్వీసులకు సంబంధించిన అమౌంట్‌ను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా జమ చేయాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించి ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ ఇన్‌ఛార్జి కార్యదర్శి అంకయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన
నిర్వాహకులకు శిక్షణా తరగతులు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో

ప్రజాశక్తి-దొరవారిసత్రం: విద్యార్థులకు వేసవి సెలవులు ముగియున్నవి. జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారమే అందించాలని అలా చేయని వారిపై చర్యలు తప్పవని దొరవారిసత్రం ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్యలు, అన్నారు. వారు మంగళవారం మండల కేంద్రంలోని ఏకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న మండల స్థాయి నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ తరగతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరంగా అందించాలని తెలిపారు. నిర్వాహకులకు ఉప్పు పొంగలి అనే వంటకంపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పూలతోట హైస్కూల్లో నిర్వాహకురాలుగా పనిచేస్తున్న నాగభూషణమ్మకు మొదటి బహుమతి, రెండవ బహుమతి మినమలమూడి ఎంపియుపి పాఠశాలలో పనిచేస్తున్న కామాక్షమ్మకు, మూడవ బహుమతిగా ఏకొల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న అన్నపూర్ణమ్మకు ఎంఈఓలు చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం చంద్రయ్య, కే.రాకుమారి సిఆర్‌పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

1న తిరుమలనగర్‌లో హనుమ జయంతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమలనగర్ గ్రామపంచాయతీలో గల తిరుమల నగర్‌లో వెలసిన శ్రీ భక్తి సిద్ధి ఆంజనేయ స్వామి ఆలయంలో 1న హనుమ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు రమేష్ స్వామి ఓ ప్రకటన తెలిపారు. ఒకటిన హనుమంతుని విగ్రహానికి అభిషేకం చేసే ప్రత్యేక అలంకరణ నిర్వహిస్తామని, అనంతరం సాయంత్రం గ్రామంలో పుష్పపల్లకిలో హనుమంతుని విగ్రహాన్ని ఊరేగిస్తామన్నారు.

మంగళంలో వేమాలమ్మ జాతర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని న్యూ మంగళం పంచాయతీలో గల గ్రామ దేవత వేమాలమ్మకు జాతరను నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. అమ్మవారికి పెద్ద ఎత్తున అంబళ్లు పోసి పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటామన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరిపట్నం బంగారు పేట బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టీవీఎస్ అనుబంధం శ్రీనివాసన్ సేవా సంస్థ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్య శిబిరం బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తామని, ఆపరేషన్లు అవసరమైన రోగులకు బుధవారం మధ్యాహ్నం తిరుపతి అరవింద ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

'సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి'

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: పుత్తూరులోని శాఖా గ్రంధాలయంలో ఈనెల 15నుంచి నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి మీనాకుమారి తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 11:30గంటల క్యాంపులో పిల్లలచే కథలు చదివించడం, కథలు చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, ఆర్ట్స్, క్రాఫ్ట్స్ ఆక్టివిటీస్, ఆటలు ఆడించడం, పాటలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి

బాలాయపల్లిలో

తిరుపతిలో

ప్రజాశక్తి-దొరవారిసత్రం: దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ జయంతి పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంగళవారం మండలం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్101 జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. నాయకులు శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులు, గోనుజకరయ్య, షబ్బీర్, కృష్ణమూర్తి, రవీంద్ర నాయుడు, బాబునాయుడు, వెంకటేశ్వర్లుయాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం పాకాల మండలంలోని ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. భారీ కేక్ కట్ చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

శ్రీకాళహస్తి: ఆత్మగౌరవానికి నందమూరి తారక రామారావు ప్రతీక అని బొజ్జల బృందమ్మ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ హాజరయ్యారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చెంచయ్యనాయుడు, కంఠా రమేష్, రేణుకాదేవి, మునిరాజా యాదవ్, సుబ్బయ్య, వజ్రం కిషోర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలు గూడూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక గమళ్ళపాళెంలో ఏర్పాటై ఉన్న టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ ను కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచి పెట్టారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు.

తిరుపతి(మంగళం): నందమూరి తారక రామారావు 101జయంతి వేడుకలను తిరుపతి పరిధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పెద్దకాపు లేఅవుట్ లో.. తిరుపతి నగర పరిధిలోని పెద్దకాపురి లేఅవుట్‌లో యూనిట్ బాధ్యులు కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి కేకును కట్ చేసి సహ పార్టీ నాయకులకు పంచిపెట్టారు. మునికృష్ణ, రామకృష్ణారెడ్డి, హేమంత్‌యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, జనార్ధన్, భరణి యాదవ్, పాల్గొన్నారు. 18వ డివిజన్ లో.. ఇనుకొండ లక్ష్మణ్ రావు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి జయంతి వేడుకలు నిర్వహించారు. ఎల్లమ్మనాయుడు, చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు. మంగళం ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ మాజీ టిడిపి అధ్యక్షులు కొల్లూరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ నందమూరి తారక రామారావు 101జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహేశ్వరి, గోపీనాథ్, శ్రీనివాసులు, చెన్నరాయప్ప, సూరిబాబు, వెంకటేష్, సుబ్బమ్మ, ధనమ్మ, అనసూయ పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టీ రామారావు జయంతి సందర్భంగా యర్రావారిపాళ్యం మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

రామచంద్రపురం: మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా జనార్ధన్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, భారీ కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అన్నదానం చేపట్టారు. నీలకంఠ చౌదరి, మధుసూదన్ రెడ్డి, గిరి, రమేష్ నాయుడు, వెంకట ప్రసాద్, చిరంజీవి, రవికుమార్, జయచంద్ర నాయుడు, గోపీనాథ్ రెడ్డి, ధనుంజయులు, గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్‌లో టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం స్థానిక టిడిపి నాయకులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి నేర్పించారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం నాయుడు, రమేష్ రెడ్డి, గౌస్ బాషా, గిరిధర్ రెడ్డి, బాల, లోకాద్రి, తులశేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ రాయల్, ధనుంజయ రెడ్డి, శంకర్, కన్నయ్య నాయుడు, హరి, గోపి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా పుత్తూరు టీడీపీ కార్యాలయం వద్ద గాలి జీవరత్నం నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టిఆర్ చిత్రపటానికి పూల మాలతో ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు. పేదలకు అన్నదాన చేపట్టారు.

తిరుపతిడెస్క్: నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని నారాయణవనం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గిరిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో షణ్ముగం, కుమార్, పొన్నుస్వామి యాదవ్, కందస్వామి మొదలి, వాసుదేవన్, గోపి, క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

వెంకటగిరి: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వెంకటగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రామచంద్ర నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, రాజేశ్వరరావు, తనుజ రెడ్డి, కిష్టయ్య, వెంకటముని పాల్గొన్నారు.

రేణిగుంట: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా ఎంజి రాజేష్ రెడ్డి మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ, పవన్, కిషోర, జగన్మోహన్, నర్సింహులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం అధ్వర్యంలో నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా వేడుకలు జరుపుకున్నారు. ఇళంగోవ రెడ్డి, తిరుమలైరెడ్డి, సతీష్ నాయుడు, బాల రాజు, పద్మనాభం రాజు, పద్దు రాజు పాల్గొన్నారు.

బాలాయపల్లి: దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మంగళవారం మస్తాన్ నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సత్యంనాయుడు, మహేష్‌నాయుడు, పాల్గొన్నారు.

సత్యవేడు: నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మంగళవారం సత్యవేడులో టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. మస్తాన్, సుబ్రహ్మణ్యం రాజు, బాలసుందరం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిట్టి రెడ్డి, అమావాస్య రెడ్డి పాల్గొన్నారు.

తిరుపతిడెస్క్: ఎన్‌టీఆర్ జయంత్రి పురస్కరించుకొని కేవీబీ పురంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముందుగా ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రామంజల నాయుడు, గోపినాథ్ రెడ్డి, బాలాజీ, సంగారెడ్డి, మురగారెడ్డి, రవి మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ ఆనంద్ బాబుకు
పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్:

సిమ్స్ పూర్వ విద్యార్థి డాక్టర్ బాలపోగు ఆనందబాబుకు క్లినికల్ సైకాలజీ విభాగంలో ఆల్కహాల్ అడిక్షన్ ట్రీట్మెంట్‌పై సమర్పించిన పరిశోధనాంశంకు ఢిల్లీ హిమాలయ గర్వాల్ యూనివర్సిటీ పీహెచ్‌డి ప్రదానం చేసింది. క్లినికల్ సైకాలజీ విద్యార్థిగా ఆల్కహాల్ అండ్ సబ్‌స్టాన్ యూజ్ ఇన్ హ్యూమటేరియన్ అండ్ పోస్ట్ కాంప్లిట్ సిట్యుయేషన్ అసెస్మెంట్ (మత్తు పదార్థాలు సేవించిన వారికి పూర్తిస్థాయి నివారణ కల్పించే విధంగా చికిత్స చేయడం) అన్న అంశంపై చేసిన పరిశోధనకుగాను ఢిల్లీ హెచ్‌జి యూనివర్సిటీ పిహెచ్‌డి ప్రధానం చేసింది. డాక్టర్ ఆనంద్ బాబు 300మంది రోగులపై పరిశోధనలు చేసి 280పేజీల పరిశోధన పత్రాలను సమర్పించడం జరిగింది. డీన్ డాక్టర్ సైలెస్ ఆధ్వర్యంలో డాక్టర్ విభా దివేది పర్యవేక్షణలో ఈ పరిశోధన సాగింది. ఆల్కహాలు, గంజాయి, నార్కోటిక్ వంటి మత్తు పదార్థాలకు బానిసగా మారిన వారిని పూర్తిగా వాటి నుంచి దూరం చేయడానికి చికిత్స చేసే విధానం ఈ పరిశోధన ద్వారా అందుబాటులోకి వచ్చింది. చంద్రగిరికి చెందిన డాక్టర్ ఆనంద్ బాబు సమాజానికి తన వంతు సేవలు అందించాలన్న కృత నిశ్చయంతో ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు.

చెవిరెడ్డి కుట్రతో 36 మంది టీడీపీ నేతలపై కేసులు

- కేసుతో సంబంధం లేని వారి పేర్లు ఎత్తివేయాలి
- తిరుపతి ఎస్పీకి విజ్ఞప్తి చేసిన పులివర్తి నాని

ప్రజాశక్తి-రామచంద్రాపురం(తిరుపతి రూరల్): చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుట్రలో భాగంగా కేసులో సంబంధం లేని 36మంది టీడీపీ ముఖ్య నేతలపై కేసులు నమోదు చేయించారని టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. మంగళవారం తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిశారు. తిరుమల నగర్‌కు చెందిన వైసీపీ నేత రాజీవ్ ఫిర్యాదుతో 26వ తేది 36మందిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలంలో లేని, కేసుతో సంబంధం లేని ముఖ్య నేతలందరిపై 307సెక్షన్ల కింద కేసులు నమోదు చేయించడం దుర్మార్గమన్నారు. తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష పడాల్సిందేనని, అయితే ఘర్షణ సందర్భంగా లభించిన వీడియో పుటేజ్‌లో లేని వారిని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రోద్బలంతో కేసులో ఇరికించారని మండిపడ్డారు. పై అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. వీడియో ఫుటేజ్ ను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారని పులివర్తి నాని తెలిపారు.

పరామర్శ

వైసీపీ మూకలు హత్యాయత్నంలో గాయపడి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని మంగళవారం అమరావతి జేఏసీ నేతలు పరామర్శించారు. సౌమ్యుడైన ఆయనపై వైసీపీ నాయకులు హత్యాయత్నంకి పాల్పడడం హేయమైన చర్యగా జేఏసీ మెంబర్లు అభివర్ణించారు. పటిష్ట బందోబస్తు ఉండాల్సిన స్ట్రాంగ్ రూమ్ వద్ద వైసీపీ మూకలు నానిపై హత్యాయత్నం చేయడం దారుణమన్నారు. అమరావతి జేఏసీ మెంబర్లు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, ఎ.యుగంధర్, రాధమ్మ, వరలక్ష్మి, రాగలత, కె.వి.ఎస్ చౌదరి తదితరులు ఉన్నారు.

'కోడలి చేతిలో వృద్ధ దంపతులు బలి'

ప్రజాశక్తి-తిరుమల: తిరుమలలో గత 50 సంవత్సరాలగా జీవిస్తున్న శ్రీనివాసులు రెడ్డి, గురమ్మ అనే దంపతులకు ఒక కుమారుడు, కుమారుడు వృద్ధాప్యంలో చూసి కడతేరుస్తారని తన పేరు మీద ఉన్న ఆస్తిని కుమారుడి పేరు మీద రాసిచ్చి శేష జీవితం సాఫీగా గడుపుదామని అనుకున్నాడు. ఇంతలో విధి ఆడిన నాటకంలో కుమారుడు అనారోగ్యంతో మరణించాడు. మరణించిన వెంటనే టీటీడీ దేవస్థానం రెవెన్యూ ఆఫీసులో భర్త పేరు పైన ఉన్న ఆస్తిని కోడలు పేరు మీదుగా మార్చుకొని తాళం వేసుకొని తన అమ్మగారి ఇల్లు అయినటువంటి రాజమండ్రికి వెళ్లిపోయింది. ఈ వృద్ధ దంపతులకు కనీసం తాళం ఇవ్వకుండా రోడ్డుపైన జీవిస్తున్నారు. తిండి లేక శ్రీనివాసరెడ్డి మరణించాడు, అనాథ శవంగానే పడి ఉన్నారు. రోడ్డుపైన అంత్యక్రియలు జరపవలసిన దుస్థితి వచ్చింది. చుట్టుపక్కల వారు సహాయ సహకారాలతో అంత్యక్రియలు చేయవలసి వచ్చింది. టీటీడీ వారు ఈ వృద్ధ దంపతులకు తగు న్యాయం చేయవలసిందిగా తిరుమల గ్రామ ప్రజలు టీటీడీ దేవస్థానాన్ని కోరడమైనది. మరి దేవస్థానం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

సమయపాలన పాటించని తపాల శాఖ సిబ్బంది

- 2 గంటలు పాటు ఖాతాదారులు నిరీక్షణ

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండల కేంద్రంలో ఉన్న తపాలా శాఖ ఉప కార్యాలయం అధికారులు.. 11 దాటిన వారి కార్యాలయంకు రాని సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. చుట్టి, బాలాయపల్లి, రామాపురం, యాచారం, మన్నూరు మిట్ట, సుబ్రమణ్యం, గ్రామస్తులు కథనం మేరకు ఉదయం 10గంటలకు ఆటోలు బాడుగకు తిసుకుని కార్యాలయం వద్దకు వస్తే 11గంటలు దాటిన తపాలా శాఖ అధికారులు రాలేదని తెలిపారు. ప్రజలకు సేవ చేయాల్సిన తపాలా శాఖ అధికారులు సమయపాలన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఓ పక్కా మండే ఎండ, మరో వైపు ఉక్క పోత. దింతో తపాలా శాఖ వద్ద వృద్ధులు అవస్థలు వర్ణనాతీతం ఉండింది. ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుకుతున్నారు.

లాయర్ పార్థసారథి రెడ్డికి కృతజ్ఞతలు

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లాయర్ వెందోటి పార్థసారథి రెడ్డికి మందబైలు, తాల్వాయిపాడు, కారుమంచి వారి కండ్రిక, అగ్రహారం పేట, ఎల్.ఏ.సాగరం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న నాయుడుపేట టు పూతలపట్టు నేషనల్ హైవే సిక్స్ రోడ్స్‌లో నుంచి ప్రజల కోసం ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో మంతనాలు జరిపి అటు ఇటు ప్రజలు తిరిగేందుకు దారి ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రజలకు అభిమానంతో కూడిన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఆ గ్రామాల ప్రజలు ఇటు నాయుడుపేటకు రావాలన్నా ఇటు నాయుడుపేట నుంచి వ్యవసాయ నిమిత్తం అటు వైపు ఉన్న పొలాల్లోకి నాయుడుపేటలో ఉన్న రైతులు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్లు దూరం అటు ఇటు తిరుగుతుండేవారు. ఈ నేషనల్ హైవే ప్రాజెక్టు వచ్చిన తర్వాత ప్రజలతో ఏమాత్రం సంప్రదింపు చేయకుండా దాదాపుగా నేషనల్ హైవే ఆరు నుంచి ఎనిమిది అడుగులు ఎత్తులో నిర్మాణం చేపట్టారు. అందులోనూ ఎక్కడ అటు ఇటు దారి లేకుండా చేయడంతో ప్రజలంతా దిగాలు పడిపోయారు. ఆ సమయంలో లాయర్ పార్థసారథి రెడ్డి వారి తరఫున బాధ్యత తీసుకుని ప్రాజెక్ట్ డైరెక్టర్‌కి ప్రజల తరఫున లేఖ రాసి వారితో అనేక మంతనాలు జరిపి దారి ఏర్పాటుకు ముఖ్య కారకులయ్యారు. దారి ఏర్పాటు చేయకుంటే అటు ఇటు మూడు కిలోమీటర్లు ఉన్న దూరం దాదాపుగా 15కిలోమీటర్లు పెరిగిపోయి ఉండేది అప్పట్లో అధికార పార్టీ నాయకులు గానీ ఎమ్మెల్యే సంజీవయ్య గాని ప్రజల బాధను ఏమాత్రం పట్టించుకోకుండా మాకు ఏ సంబంధం లేదన్నట్టున్న సమయంలో ఆయనకి ఏ సంబంధం లేకపోయినా ఎన్నో ఎన్నో ఏళ్లగా ప్రజలతో ఆయనకున్న సన్నిహిత సంబంధాల కోసం లాయర్ పార్థసారథి రెడ్డి ఆయనే బాధ్యత తీసుకుని ఎన్నో వ్యాయా ప్రయాసలకోర్చి ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో మాట్లాడి ఒప్పించి హైవే మధ్యలో తమ కోసం హైవేపై వేసే ఇనప కంచెను వేయకుండా అడ్డు అడ్డుకున్నందుకు అభిమానంతో కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి గెలుపును అడ్డుకోలేరు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదనీ తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షుడు గాలి మురళినాయుడు పేర్కొన్నారు. అధికార వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రంలో కూటమి విజయ ప్రభంజనాన్ని, శ్రీకాళహస్తి నుంచి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపును అడ్డుకోలేరన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. జూన్ 4న విడుదల కాబోయే ఫలితాల్లో టీడీపీ, జనసేన కూటమి 130నుంచి 140దాకా అసెంబ్లీ స్థానాలు, 20నుంచి 23 దాకా పారమెంట స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

గంగ జాతరకు భారీ బందోబస్తు

ప్రజాశక్తి-సత్యవేడు: నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడులో బుధవారం నుంచి మొదలయ్యే గంగమ్మ జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సత్యవేడు సిఐ దివాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన బందోబస్తు విషయాలను మీడియాతో మాట్లాడారు. బుధవారం రాత్రి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలకు కూడా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రధాన రోడ్లలో నిరంతరం పోలీసుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. సత్యవేడు సరిహద్దు ప్రాంతాల్లో కూడా ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి ఆ తర్వాతే వాహనాలను పట్టణంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. అమ్మవారిని కొలువు చేసే ప్రాంతమైన గంగమిట్ట వద్ద కూడా భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తాగి ఎవరైనా అల్లరి చేస్తే.. చర్యలు తీవ్రంగా ఉంటుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.

విద్యుత్ షాక్‌కు గురైన వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-సత్యవేడు: మండలంలోని మదనంబేడు గ్రామంలో ఆదివారం నాడు విద్యుత్ షాక్కు గురై దళితవాడకు చెందిన కృప తీవ్రంగా గాయపడ్డారు. మదనంబేడు మిట్ట ప్రాంతంలో ప్రైవేటు బాలికల వసతి గృహానికి సమీపంలో దళితవాడకు చెందిన కృప ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో గృహాన్ని నిర్మిస్తున్నారు. అయితే ఈ గృహం పైన 11కెవి విద్యుత్ తీగలు పోతున్నాయి. గృహ నిర్మాణంలో భాగంగా కృప ఇంటిపైన ఎక్కి నీటితో గోడలను తడుపుతున్నారు. అనుకోకుండా పైన పోతున్న 11కేవీ విద్యుత్ తీగలపై నీళ్ల పడడంతో కృప విద్యుత్ షాక్ గురై కింద పడ్డారు. ఈ సంఘటనను సమీప కాలనీవాసులు గమనించి విద్యుత్ షాక్కు గురైన కృపాను సత్యవేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కుటుంబ సభ్యులు కృపాను తమిళనాడులోని తిరువల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రభుత్వం ఇండ్లు కేటాయించినప్పుడే 11కేవి లైన్లను వేరే చోటికి మార్చి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఇండ్లపై వెళ్లే విద్యుత్ తీగలను ప్రజల జీవనానికి ఆటంకం లేని ప్రదేశానికి మార్చి మరోసారి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ షాక్కు గురైన తీవ్ర గాయాల పాలైన కృపకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాల్సిందిగా కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని తలారివేట్టు పంచాయతీ ఎన్టీఆర్ నగర్ గ్రామంలో నివసిస్తున్న గ్రామ పెద్ద యానాటి భాస్కర్ సోమవారం రాత్రి 10గంటలకు గుండెపోటుతో మరణించారు. ఈయన మరణం గ్రామానికి, పంచాయతీకి తీరని లోటుగా పంచాయతీ గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి పది గంటలకి గుండెల్లో నొప్పిగా ఉందని కుప్ప కూలిపోయిన వెంటనే వరదయ్యపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. అక్కడ కుదరకపోగా శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూమరణించారు. పంచాయతీలో ఎలాంటి సమస్య వచ్చినా ప్రజలకు అండగా ఉంటున్నటువంటి గ్రామ పెద్ద మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తన కుటుంబ సభ్యులక కూడా ఇంటి పెద్ద మరణించడంతో ఆ ఇంటిలో కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగిపోయారు.

In The Court of the Additional Senior Civil Judge: Tirupati
I.A.No.225/2022, I.A.No.1241/2011
O.S.No. 296/2009
P.K.Subramanyam ...Petitioner
V/s
P.Gnanamma and others ...Respondents
NOTICE TO THE RESPONDENT NO.5
R5) A.Sujatha W/o K.Sathish, Residing at D.No: 11-1-56-A, Saibala Colony, Puttur Town.
Please take Notice that the petitioner filed the above petition for notice and it stands posted to **04.07.2024** for your appearance and fails to appear on the said date at 10.30 a.m., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

In The Court of the Additional Senior Civil Judge: Tirupati
I.A.No.16/2022, O.S.No. 68/2021
S.Subbamma ...Petitioner
V/s
M.Ranga and Others ...Respondents
NOTICE TO THE RESPONDENT NO.1
R1) M.Ranga S/o M.Ramanjaneyulu, Flat No.601, Lakshminarayana Towers, Upparapalle Village, Near Narayanadri Hospital, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioner filed the above suit for cancelation of regd. Sale deed Dt. 16.06.2017 vide Doc. No.2039/2017. She filed the above petition to impled Union Bank of India as R2 and R3 in the suit. The above petition stands posted to **26.06.2024** for your appearance and fails to appear on the said date at 10.30 a.m., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

In The Court of the Additional Senior Civil Judge: Tirupati
I.A.No.19/2022
O.S.No. 68/2021
S.Subbamma ...Petitioner
V/s
M.Ranga and Others ...Respondents
NOTICE TO THE RESPONDENT NO.1
R1) M.Ranga S/o M.Ramanjaneyulu, Flat No.601, Lakshminarayana Towers, Upparapalle Village, Near Narayanadri Hospital, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioner filed the above suit for cancelation of regd. Sale deed Dt. 16.06.2017 vide Doc. No.2039/2017. She filed the above petition seeking injunction not interfere with her possession. The above petition stands posted to **26.06.2024** for your appearance and fails to appear on the said date at 10.30 a.m., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

In The Court of the Additional Senior Civil Judge: Tirupati
I.A.No.17/2022 in I.A.No.116/2021
O.S.No. 68/2021
S.Subbamma ...Petitioner
V/s
M.Ranga and Others ...Respondents
NOTICE TO THE RESPONDENT NO.1
R1) M.Ranga S/o M.Ramanjaneyulu, Flat No.601, Lakshminarayana Towers, Upparapalle Village, Near Narayanadri Hospital, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioner filed the above suit for cancelation of regd. Sale deed Dt. 16.06.2017 vide Doc. No.2039/2017. She filed the above petition to impled Union Bank of India as R2 and R3 in the baove injunction Petition. The above petition stands posted to **26.06.2024** for your appearance and fails to appear on the said date at 10.30 a.m., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

In The Court of the Additional Senior Civil Judge: Tirupati
I.A.No.18/2022 in I.A.No.117/2021
O.S.No. 68/2021
S.Subbamma ...Petitioner
V/s
M.Ranga and Others ...Respondents
NOTICE TO THE RESPONDENT NO.1
R1) M.Ranga S/o M.Ramanjaneyulu, Flat No.601, Lakshminarayana Towers, Upparapalle Village, Near Narayanadri Hospital, Tirupati Urban Mandal, Tirupati District.
Please take Notice that the petitioner filed the above suit for cancelation of regd. Sale deed Dt. 16.06.2017 vide Doc. No.2039/2017. She filed the above petition to impled Union Bank of India as R2 and R3 in the above injunction Petition. The above petition stands posted to **26.06.2024** for your appearance and fails to appear on the said date at 10.30 a.m., the matter will be decided in ex-parte.
M.NAGARAJU
Advocate, Tirupati.

IN THE COURT OF X ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
AS. No.73 of 2018
Rayalcheruvu Chinna Kuppa Reddy **...Appellant**
Vs.
Rayalcheruvu Venkatamuni Reddy & others **...Respondents**
APPEAL NOTICE TO THE RESPONDENT NO.2
TO
R2. Rayalcheruvu Murali, S/o R.Damodar Reddy, residing at D.No.1-37/A, Vippamanipateda, Brahmanapattu Post, Renigunta Mandal, Tirupati District.
Please take appeal notice in the appeal is posted to 19.06.2024 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 19.06.2024
M.Vani,
P.Muralikrishna Reddy,
Advocates, Tirupati.